ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 18.12.2025 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ఒమన్, ఇథియోపియా, జోర్డాన్ దేశాల పర్యటన ముగించుకుని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్వదేశానికి బయలుదేరారు.

2. ఒమన్ సుల్తాన్ హైతం బిన్ తారిక్ ఈ రోజు 'ఆర్డర్ ఆఫ్ ఒమన్' అవార్డును ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ప్రదానం చేశారు.

3. రాష్ట్రాల పబ్లిక్ సర్వీస్ కమిషన్ల అధ్యక్షుల జాతీయ సదస్సును రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రేపు హైదరాబాద్ లో ప్రారంభించనున్నారు.

4. ప్రముఖ శిల్పి, పద్మభూషణ్ అవార్డు గ్రహీత రామ్ సుతార్ మరణం పట్ల రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్, ప్రధానమంత్రి నరేంద్ర మోది సంతాపం వ్యక్తం చేశారు.

-----------------------------

**EVE PM - OMAN**

ఈరోజు మస్కట్‌లోని రాయల్ ప్యాలెస్‌లో జరిగిన కార్యక్రమంలో, భారత్-ఒమన్ సంబంధాలలో దార్శనికమైన నాయకత్వాన్ని అందించిడంలో అసాధారణ కృషి చేసినందుకు గాను ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ఒమన్ సుల్తాన్ హైతం బిన్ తారిక్ 'ఆర్డర్ ఆఫ్ ఒమన్' అవార్డును ప్రదానం చేశారు. రెండు దేశాల మధ్య దౌత్య సంబంధాలు ఏర్పడి 70 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా నరేంద్ర మోదీ చేపట్టిన పర్యటన సందర్భంగా ఈ అవార్డు ప్రదానం

చేశారు. ఈ గౌరవం వ్యూహాత్మక భాగస్వామ్యానికి ప్రత్యేక ప్రాముఖ్యతను ఇచ్చింది. ప్రధానమంత్రి ఈ గౌరవాన్ని రెండు దేశాల మధ్య ఉన్న పురాతన స్నేహానికి అంకితం చేశారు. దీనిని 1.4 బిలియన్ల భారతీయులు, ఒమన్ ప్రజల మధ్య ఉన్న ఆప్యాయతకు ఒక నివాళి అని ఆయన అభివర్ణించారు.

ఇలా ఉండగా భారత్, ఒమన్ ఈరోజు సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం - CEPA పై సంతకం చేసి, ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక ఆర్థిక సంబంధాలలో ఒక ముఖ్యమైన మైలురాయిని నమోదు చేశాయి. ఒమన్ సుల్తాన్ హైతం బిన్ తారిక్ ప్రధాన మంత్రి నరేంద్ర మోది సమక్షంలో కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పియూష్ గోయల్, ఒమన్ వాణిజ్య, పరిశ్రమ, పెట్టుబడి శాఖ మంత్రి ఖైస్ అల్ యూసఫ్ ఈ ఒప్పందంపై సంతకం చేశారు. భారత్ కు ఒమన్ ఇచ్చే ప్రాముఖ్యతను ప్రత్యక్షంగా ప్రదర్శిస్తు 20 సంవత్సరాల తర్వాత ఒమన్ రెండవ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (FTA) కుదుర్చుకుంది. ఇందువల్ల మరిన్ని ఉద్యోగాలు లభిస్తాయి. వ్యాపారాలకు మెరుగైన మార్కెట్ లభిస్తుంది. రెండు దేశాలకు గొప్ప ఆర్థిక అవకాశాలను సృష్టిస్తుంది. సముద్ర వారసత్వం, విద్య, వ్యవసాయం, చిరు ధాన్యాల సాగు రంగాలలో ఇరుపక్షాలు అవగాహన ఒప్పందాలపై కూడా సంతకం చేశాయి. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మాట్లాడుతూ...

**S/B - PM MODI**

కాగా ప్రదానమంత్రి నరేంద్ర మోదీ పర్యటన ముగించుకుని న్యూఢిల్లీ బయలుదేరారు.

**NSD**

----------------------------

**PSCs జాతీయ సదస్సు**

రాష్ట్రాల పబ్లిక్ సర్వీస్ కమిషన్ల అధ్యక్షుల జాతీయ సదస్సును రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రేపు హైదరాబాద్ లో ప్రారంభించనున్నారు. తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ సదస్సు నగర శివార్లలోని ఫిల్మ్ సిటీలో రెండు రోజుల పాటు జరుగుతుంది. ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ శనివారం ముగింపు కార్యక్రమంలో పాల్గొంటారు. రాష్ట్ర గవర్నర్

జిష్ణు దేవ్ వర్మ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, UPSC ఛైర్మన్ అజయ్ కుమార్ ఈ సదస్సులో పాల్గొంటారు. ప్రభుత్వ ఉద్యోగ నియామక ప్రక్రియల్లో పారదర్శకత, జవాబుదారీతనం పెంచడం, పరీక్షల నిర్వహణలో ఎదురవుతున్న సవాళ్లు, ప్రవేశపెడుతున్న సంస్కరణలు, ఆధునిక సాంకేతికత ఉపయోగించటం, రాష్ట్ర కమిషన్లు ఎదుర్కొంటున్న న్యాయపరమైన అంశాలు వంటి పలు అంశాలపై ఈ సదస్సులో చర్చిస్తారు.

**DESK**

-------------------

**SHIVRAJ PRESS CONFERENCE**

లోక్‌సభలో ప్రతిపక్షాల ప్రవర్తన ప్రజాస్వామ్య సమగ్రతను దెబ్బతీసిందని గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి, సీనియర్ బీజేపీ నాయకులు శివరాజ్ సింగ్ చౌహాన్, ఆరోపించారు. న్యూఢిల్లీలో ఈరోజు మీడియాతో ఆయన మాట్లాడుతూ.. వికసిత్ భారత్ - జి రామ్ జి బిల్లు 2025పై చర్చ సందర్భంగా ప్రతిపక్షాల తీరును మంత్రి ఖండించారు. గతంలో 100 రోజుల ఉపాధికి హామీ ఉండేదని, ఇప్పుడు ఈ బిల్లు కింద దానిని 125 రోజులకు పెంచినట్లు మంత్రి తెలిపారు. ఈ పెంపుదలకు మద్దతుగా తగిన నిధులను ప్రతిపాదించామని, మొత్తం ఒక లక్ష 51 వేల 282 కోట్ల రూపాయలలో కేంద్రం వాటా 95 వేల కోట్ల రూపాయలకు పైగా ఉందని ఆయన అన్నారు.

**BYTE – SHIVRAJ**

**NSD**

----------------------------

**LS - MSME EXPORT**

2025-26 మధ్యకాలంలో ఈ ఏడాది సెప్టెంబర్ వరకు తొమ్మిది లక్షల 52 వేల కోట్ల రూపాయల విలువైన MSME ఉత్పత్తులు ఎగుమతి అయ్యాయని ప్రభుత్వం తెలిపింది. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల శాఖ సహాయ మంత్రి శోభా కరంద్లాజే ఈరోజు లోక్‌సభలో ఒక ప్రశ్నకు లిఖితపూర్వక సమాధానమిస్తూ... ఈ కాలంలో దేశ ఎగుమతి పనితీరు ఎలక్ట్రానిక్ వస్తువులు, ఔషధాలు, ఇంజనీరింగ్ వస్తువుల నేతృత్వంలోని కీలకమైన అధిక విలువ, సాంకేతికత ఆధారిత రంగాలలో బలమైన ఊపును ప్రతిబింబిస్తుందని

తెలియజేశారు. తక్కువ GST రేట్ల వల్ల ముడి పదార్థాలు, సేవల మరింత చౌకగా అందుబాటులోకి వచ్చాయన్నారు.

**NSD**

---------------------------

**RS-KHELO INDIA**

ఖేలో ఇండియా పథకం కింద ఏప్రిల్ 2024 నాటికి దేశవ్యాప్తంగా ఉన్న ఖేలో ఇండియా కేంద్రాలలో 28 వేల మందికి పైగా క్రీడాకారులకు శిక్షణ ఇచ్చినట్లు కేంద్రం తెలిపింది. క్రీడలు, యువజన వ్యవహారాల శాఖ మంత్రి మన్సుఖ్ మాండవియా ఈ రోజు రాజ్యసభలో ఒక ప్రశ్నకు లిఖితపూర్వక సమాధానం చెబుతూ.. దేశవ్యాప్తంగా 991 ఖేలో ఇండియా కేంద్రాలు పనిచేస్తున్నాయని మంత్రి చెప్పారు. ఖేలో ఇండియాలో పతక విజేతలు భారత ప్రభుత్వ ఉద్యోగాలలో ఉద్యోగాలు, ప్రోత్సాహకాలకు అర్హులని కూడా మాండవియా తెలియజేశారు.

**NSD**

---------------------------

**RS- FOREST COVER**

దేశంలో అటవీ, వృక్ష సంపద విస్తీర్ణం 8 లక్షల 27 వేల 356 చదరపు కిలోమీటర్లకు పైగా ఉందని పర్యావరణ, అటవీ వాతావరణ మార్పుల కేంద్ర సహాయ మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ తెలిపారు. ఇది దేశ భౌగోళిక విస్తీర్ణంలో 25.17 శాతమని వివరించారు. రాజ్యసభలో ఒక ప్రశ్నకు మంత్రి లిఖితపూర్వక సమాధానం ఇస్తూ.. 2021లో చివరిగా జరిపిన అంచనాతో పోలిస్తే దేశంలో మొత్తం అటవీ, వృక్ష విస్తీర్ణం సుమారు వెయ్యి 446 చదరపు కిలోమీటర్లు పెరిగిందని తాజా భారత అటవీ స్థితిగతుల నివేదిక ఐఎస్ఎఫ్ఆర్ 2023 తెలిపిందన్నారు. దేశంలోని అడవుల రక్షణ, పరిరక్షణ, నిర్వహణతో సహా అటవీ విస్తీర్ణాన్ని పెంచడానికి కేంద్ర ప్రభుత్వం వివిధ పథకాలు, కార్యక్రమాల ద్వారా రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు సాంకేతిక, ఆర్థిక సహాయాన్ని అందిస్తుందని మంత్రి చెప్పారు.

**NSD**

---------------------------

**PREZ-VP-PM-SUTAR**

ప్రముఖ శిల్పి, పద్మభూషణ్ గ్రహీత రామ్ సుతార్ మరణం పట్ల రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్, ప్రధానమంత్రి నరేంద్ర మోది సంతాపం వ్యక్తం చేశారు. ఆయన అసాధారణ కృషి భారత కళాత్మక, సాంస్కృతిక వారసత్వాన్ని సుసంపన్నం చేసిందని రాష్ట్రపతి సామాజిక మాధ్యమ పోస్టులో పేర్కొన్నారు.

ప్రపంచంలోని ఎత్తైన విగ్రహం అయిన ఐకానిక్ స్టాట్యూ ఆఫ్ యూనిటీ, మహాత్మా గాంధీ, ఛత్రపతి శివాజీ మహారాజ్ వంటి గొప్ప నాయకులను గౌరవించే లెక్కలేనన్ని స్మారక రచనలతో సహా భారతీయ కళకు పురాణ శిల్పి అసాధారణ కృషి మన దేశ సాంస్కృతిక వారసత్వంపై చెరగని ముద్ర వేసిందని ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ అన్నారు.

రామ్ వంజీ సుతార్ ఒక అద్భుతమైన శిల్పి అని, ఆయన నైపుణ్యం కెవాడియాలోని ఐక్యతా విగ్రహంతో సహా మన దేశంలో అత్యంత ప్రసిద్ధమైన మైలురాళ్లను అందించిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు.

**NSD**

---------------------------

**RAILWAY- SPECIAL TRAINS**

క్రిస్మస్, నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఏర్పడే రద్దీని దృష్టిలో పెట్టుకుని తొమ్మిది జోన్లలో 138 ప్రత్యేక రైళ్లను రైల్వే శాఖ నడపనుంది. ఈ సందర్భంగా 650 ట్రిప్పులను ప్రతిపాదించి ఆమోదించారు. ఇప్పటివరకు 244 ట్రిప్పులను నోటిఫై చేసినట్లు రైల్వే మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. పశ్చిమ రైల్వేలో అత్యధికంగా 26 రైళ్లను నడుపుతారు. సెంట్రల్ రైల్వే 18 రైళ్లను, దక్షిణ మధ్య రైల్వే 26 రైళ్లను, సౌత్ ఈస్ట్ సెంట్రల్ రైల్వే 12 రైళ్లను నడుపనున్నట్లు తెలిపింది.

**NSD**

---------------------------

**GAURAV::SWATI** **EP-II**

**18.12.2025**

**EVE PM - OMAN**

Prime Minister Narendra Modi has been conferred with the 'Order of Oman' award by the Sultan of Oman, Sultan Haitham bin Tarik, for his exceptional contribution to India-Oman ties and his visionary leadership during a ceremony at the Royal Palace in Muscat, today. The conferment of the honour during the Prime Minister's visit to Oman, coinciding with the completion of 70 years of diplomatic relations between the two countries, imparted special significance to the occasion and to the Strategic Partnership. Prime Minister has dedicated the honour to the age-old friendship between both the countries and called it a tribute to the warmth and affection between the 1.4 billion people of India and the people of Oman.

Earlier, India and Oman marked a significant milestone in their bilateral economic relations by signing the Comprehensive Economic Partnership Agreement - CEPA, today. It will be a harbinger that will allow fair and predictable regime and labour mobility for India's workforce while fully respecting Oman's sovereign employment policy. The agreement was signed by Union Minister of Commerce and Industry, Piyush Goyal and his Oman counterpart, Minister of Commerce, Industry and Investment Promotion, Qais Al Yousef in the presence of the Sultan of Oman, Sultan Haitham bin Tarik and Prime Minister, Narendra Modi. Both the top leaders welcomed the signing of Comprehensive Economic Partnership Agreement as a milestone in bilateral ties, affirming that it would significantly strengthen India-Oman strategic partnership.

This is Oman's second Free Trade Agreement (FTA) after 20 years with a country directly that demonstrates the importance Oman gives to India as a friendly Nation. It will create more jobs, better market access for businesses and greater economic opportunities for both the countries. The two sides also signed MoUs in the fields of maritime heritage, education, agriculture, and millet cultivation.

**<><><>RAJESH BALI/OMAN/MAIL/1727 HRS**

**GAURAV EP-1**

**18.12.2025**

**PREZ-VP-PM-SUTAR**

President Droupadi Murmu, Vice-President C P Radhakrishnan and

Prime Minister Narendra Modi have expressed grief over the death of Padma Bhushan recipient and eminent sculptor Ram Sutar. In a social media post, the President said that the exceptional contributions of the sculptor have enriched India’s artistic and cultural heritage. President Murmu added that the monumental works of Sutar, including the Statue of Unity, stand as great symbols of India's enduring legacy. Sharing condolences to the family members and admirers of the sculptor, Ms Murmu noted that his art will continue to inspire generations of artists.

Vice-President C P Radhakrishnan said that the extraordinary contributions of the legendary sculptor to Indian art, including the iconic Statue of Unity, the world’s tallest statue and countless monumental works honouring great leaders such as Mahatma Gandhi and Chhatrapati Shivaji Maharaj, has left an indelible mark on our nation’s cultural heritage. Mr Radhakrishnan said that the sculptor lived a life of immense creativity and dedication, inspiring generations with his mastery and vision. He added that his sculptures stand as timeless tributes to India’s spirit, cultural heritage and history. Prime Minister Narendra Modi said that he was a remarkable sculptor whose mastery gave India some of its most iconic landmarks, including the Statue of Unity in Kevadia. Mr Modi said that Sutar’s works will always be admired as powerful expressions of India’s history, culture and collective spirit. Prime Minister added that the works of Ram Vanji Sutar will continue to inspire artists and citizens alike.

**<><>RISHU/PRIYA/ANKIT/1644 HRS**

**GAURAV** **EP-I**

**18.12.2025**

**RAILWAY- SPECIAL TRAINS**

Indian Railways will run 138 special trains across nine zones to manage the surge during Christmas and New Year. These trains have been planned, with 650 trips proposed and approved. The Ministry of Railways in a statement said that so far 244 trips have been notified. It added that Western Railway has the highest share with 26 trains, Central Railway is operating 18 trains, while South Central Railway has planned 26 trains and South East Central Railway is having 12 trains during this time to meet the festive rush. The Ministry said that by running these special trains, the Railways is providing additional capacity, comfort, and convenience,

helping passengers celebrate Christmas and New Year 2026 without any hassle.

**<><>ARZOO/BHANU/1627 HRS**

**MANOGYAN:: SUSHMAA EPP 18.12.2025**

**LS - MSME EXPORT**

The government has said that MSME products worth over nine lakh 52 thousand crore rupees were exported during 2025-26 till September this year. Minister of State for Micro, Small and Medium Enterprises Shobha Karandlaje said this in a written reply to a Question in Lok Sabha today. She informed that India's export performance during the period reflects strong momentum in key high value and technology driven sectors, led by electronic goods, pharmaceuticals, and engineering goods. Mrs Karandlaje said, the Government has approved the Export Promotion Mission as a comprehensive framework to strengthen the overall export ecosystem. The Minister said, lower GST rates have made raw materials and services more affordable, motivating small and medium enterprises and start-ups to scale up operations, invest in innovation, and compete both domestically and globally.

**<><>DIPENDRA/ANAND/1443**

**GAURAV::SWATI EPP 18.12.2025**

**RS- FOREST COVER**

Union Minister of State for Environment, Forest and Climate Change Kirti Vardhan Singh has informed that the forest and tree cover of the country is over 8 lakh 27 thousand and 356 Square kilometer which is 25.17 percent of its geographical area. In a written reply to a question in the Rajya Sabha, the Minister informed that as per latest India State of Forest Report-ISFR 2023, the total forest and tree cover of the country has increased by around one thousand 446 square kilometer as compared to the last assessment in 2021. The Minister said that the government provides technical and financial support to States and Union Territories through various schemes and programmes of the Central Government for enhancement of forest cover including protection, conservation and management of forests in the country. This includes the National Mission

for a Green India, Forest Fire Prevention and Management Scheme, Nagar Van Yojana and Integrated Development of Wildlife Habitats. He also said that a plantation campaign Ek Ped Maa Ke Naam has also been launched to undertake plantation activities across the country. The campaign has contributed large scale plantation aiding the enhancement of green cover in the country.

**<><><> ANAND/1602 HRS**

**GAURAV::SWATI EPP**
**18.12.2025**
**RS-KHELO INDIA**

The Centre has said that more than 28 thousand athletes have been trained at Khelo India Centres across the country as of April 2024 under Khelo India scheme. Minister of Sports and Youth Affairs Mansukh Mandaviya this in a written reply to a question in Rajya Sabha today. The Minister said that 991 Khelo India Centres are operational across the country. Mr Mandaviya also informed that Khelo India Meritorious Athletes (Medal Winner) are eligible for Jobs and Incentives in the Government of India Employment.

**<><><>AKSHIT/1734 HRS**

**SHIVRAJ PRESS CONFERENCE**

Rural Development Minister and senior BJP leader Shivraj Singh Chouhan has accused the opposition of undermining the integrity of democracy with their conduct in the Lok Sabha today. Briefing media in New Delhi, the Minister condemned the act of the opposition which occured during the discussion of the Viksit Bharat - G RAM G Bill 2025. The Minister highlighted that previously, there was a guarantee of 100 days of employment, which has now been increased to 125 days under the bill. He added that adequate funds have been proposed to support this expansion, totaling one lakh 51 thousand 282 crore rupees out of which the Centre's share exceeds 95 thousand crore rupees.

(**BYTE - SHIVRAJ)**

**<><>BHANU/PRIYA/1609 HRS**